పండుగల దృష్ట్యా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నెల్లూరు,జనవరి6 ప్రభాతవార్త-విద్య సంక్రాతి పండుగను పురస్కరించుకుని ప్రయాణీకుల సౌకర్యార్థం తమ సంస్థ జిల్లాలోని అన్ని డిపోలనుండి ప్రత్యేక బస్సులను నడుపనుందని ఆర్టీసీ సంస్థ రీజనల్ మేనేజర్ పి.వి.శేషయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల10వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. నెల్లూరు-హైదరాబాద్ ల మధ్య 102 బస్సులు, బెంగుళూరు-నెల్లూరుల మధ్య 30 బస్సులు, చైన్నై-నెల్లూరు మధ్య 12 బస్సులు, కర్నూలు-నెల్లూరు లమధ్య06 బస్సులు, నడుపనున్నామని తెలిపారు. ప్రయాణీకుల రద్దీని బట్టి అప్పటి కప్పుడు కూడా మరిన్ని నూతన బస్సులను నడిపేందుకు తమ సిబ్బందిని ఆదేశించటం జరిగిందన్నారు. ప్రత్యేక బస్సుల్లో కూడా సాధారణ చార్జీలను మాత్రమే తీసుకోవటం జరుగుతుందని, ఈ ప్రత్యేక బస్సులకు కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించటం జరిగిందన్నారు. అలాగే పోను,రాను రెండు టిక్కెట్స్ను ఒకే సారి ఆన్లైన్లో బుక్స్ చేసుకున్న ప్రయాణీకులకు చార్జీ నగదులో 10శాతం రాయితీ ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రయాణీకులు ఈ సౌకర్యాని వినియోగించుకోవాలని కోరారు.

బారాషాహీద్ దర్గాలో కార్మికుల విన్నపాలు

నెల్లూరు కార్పొరేషన్,జనవరి6,ప్రభాతవార్త ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రొట్టెల పండుగ ప్రాంగణంలో మున్సిపల్ కార్మికులు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసే విధంగా జగన్ మనస్సు మార్చాలని బారాషాహీద్లను మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు వేడుకున్నారు.మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మె 12వ రోజులో భాగంగా వినూత్నంగా కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నిండు ప్రాణాలను బలికొన్న గెదె .... మరో ఇద్దరికి గాయాలు

మర్రిపాడు,జనవరి 6 ప్రభాతవార్త : ఓక నిండు ప్రాణాన్ని పాడి గెదె బలితీసుకున్నది.పాడి గెదె యజమాని నిర్లక్ష్యం వల్ల ఓ మహిళ మృత్యువాత కు గురైంది,మరో ఇద్దరికి తీవ్రగాయాలైయ్యాయి.ఈ సంఘటన నెల్లూరు, ముంబాయి జాతీయరహదారిపై నందవరం కూడలి వద్ద శుక్రవారం రాత్రి జరిగింది.పోలీసులుమరియు ప్రత్యక్షల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.నెల్లూరు నగరానికి చెందిన సోమ వరప్రసాద్,రాజేశ్వరి దంపతులు మర్రిపాడు మండలం పొంగూరు నుంచి నెల్లూరు కు బయలుదేరారు.ఈ సమయంలో నందవరం చెక్పోస్టు సమీపంలో ఓక గెదె పడి ఉండడంతో ప్రసాద్ ఈ గెదెను తప్పించపోతుండగా నెల్లూరు వైపు నుండి కడప వైపు వెల్తున్న టాటా ఆల్వీన్ వాహనం కారును ఢీకొన్నది.దీంతో కారులో ఉన్న వరప్రసాద్ కు ఆయన సతీమని రాజేశ్వరికి తీవ్రగాయాలు కాగా టెంపో డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు ఈ సమాచారాన్ని మర్రిపాడు పోలీసులకు తెలిపారు.ఎస్సై విశ్వనాథ రెడ్డి తన సిబ్బందితో సంఘటన ప్రాంతానికి చెరుకొన్నారు.ప్రమాదం కారణాలను ఎస్సై అడిగి తెలుసుకున్నారు,స్థానికుల సహాయంతో గాయపడిన ముగ్గురిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మెరుగైన వైద్యం కొరకు నెల్లూరు తరలించగా సోమా వరప్రసాద్ ,రాజేశ్వరి దంపతులను నెల్లూరులోని అపోలో వైద్యశాలలో చికిత్స పోందుతూ రాజేశ్వరి (52) మృతి చెందారు.ఆమె భర్త వరప్రసాద్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ మేరుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అల్లూరు జెండా ఉత్సవంలో ఎంపి, ఎమ్మెల్యే

అల్లూరు, జనవరి 6 ప్రభాతవార్త అల్లూరు తూర్పు వీధిలో ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద నిర్వహిస్తున్న జెండా ఉత్సవ కార్యక్రమానికి శనివారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి పాల్గొని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి నెలలో నిర్వహించే తూర్పు వీధిలో వెలసివున్న ఆంజనేయ స్వామి జెండా ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా నిర్వహించారు. ఆంజనేయస్వామికి ఉదయం అభిషేకాలు, పూజలు అనంతరం సాయంత్రం పూల అలంకరణ,విద్యుత్ దీపాలంకరణ, మంగళ వాయిద్యాలు, బాణాసంచా శబ్దాల మధ్య స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ఆంజనేయస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు

నెల్లూరు కార్పొరేషన్, జనవరి6, ప్రభాతవార్త విజయవాడలో ఈ నెల 19వ తేదీన అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ సందర్భంగా నెల్లూరు నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కార్పొరేషన్ కమిషనర్ వికాస్మర్మత్ అధికారులను ఆదేశించారు.స్థానిక విఆర్సి కూడలిలోని అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా అన్ని అంబేద్కర్ విగ్రహాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని, నూతన శోభతో సంతరించుకునేలా ఏర్పాట్లను చేయాలని సూచించారు. ప్రజలంతా 8వ తేదీ నగరంలోని అన్ని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు.విజయవాడలో అవిష్కరించనున్న అంబేద్కర్ స్మృతివనం గురించి 9వ తేదీన స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో సభను ఏర్పాటు చేసి ప్రజలను ఆహ్వానించాలని కమిషనర్ సూచించారు.అన్ని సచివాలయాల్లో సిగ్నేచర్ క్యాంపులను నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు,సిబ్బంది,సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

మాలకొండలో ప్రముఖులు - ఆదాయం రూ.10.2లక్షలు

వలేటివారిపాలెం జనవరి 6, ప్రభాతవార్త మండలంలోని మాలకొండకు శనివారం కందుకూరు ఎమ్మెల్యే మహీధర్రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ప్రముఖ ఆధ్యాత్మక గురువుగారు స్వామీజీ శివరామానంద సరస్వతి తదితర ప్రముఖులు విచ్చేశారు.వీరంతా స్వామివారికి ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ విశిష్ఠతను గురించి ఎమ్మెల్యే మహీధర్రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.వీరితోపాటు పలువురు భక్తులు దర్శించుకున్నారు.తద్వారా సా స్వామివారికి రూ.6,73,860ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.4,250లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.19880లు, వివాహాల నిర్వహణ వలన రూ.10,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.20,525లు,వాహనపూజల వలన రూ.2,720లు, ప్రత్యేకదర్శనం రూ.115600లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.980లు,రూములఅద్దెలు రూ.32,460లు,కవర్లు అమ్మకం వలన రూ.3600లు,అన్నదానం నిమిత్తం రూ.2,72,898లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,65,215లు మేర స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు ఏర్పాట్లును పర్యవేక్షించారు. .ఎస్సై బిబి నాయక్ శాంతి భద్రతలు పర్యవేక్షించారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

బాధ్యతలు స్వీకరించిన అదనపు ఎస్పీ

నెల్లూరు క్రైమ్, జనవరి 6, ప్రభాతవార్త జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)గా సీహెచ్ సౌజన్య శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా రాజమహేంద్రవరం, ఏసీబీ నుండి నెల్లూరు జిల్లాకు ఆమె వచ్చారు. 2012 బ్యాచ్ డీఎస్పీగా ఎంపికై తెనాలి, గుంటూరు క్రైమ్, ఇంటలిజెన్స్, చేవెళ్ళ, వికారాబాద్ పలు చోట్ల విధులు నిర్వహించి ఆమె ఉద్యోగ నిర్వహణలో తనదైన ముద్ర వేశారు. పోలీసు కార్యాలయం సిబ్బంది, ఎస్బీ, డీసీఆర్బీ, ఏఆర్, హోంగార్డ్స్, సీసీసీ, సైబర్ టీం, ఐటీ కోర్టీం తదితర అన్ని విభాగాల అధికారులు ఏఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

2024లో వైసీపీకి ప్రజలు బ్రహ్మరథం

ముత్తుకూరు,జనవరి6,ప్రభాతవార్త రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ వైసీపీకి బ్రహ్మరథం పట్టబోతున్నారని,మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు.శనివారం సాయంత్రం మండలకేంద్రంలో సామాజిక,సాధికారిక బస్సు యాత్రను ఆశేష జనవాహిక మధ్య వాణి హాల్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ వచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షతులుగా వ్యవహాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి నారాయణ మూర్తి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అన్నారు.టిడిపి గవర్నమెంట్ హయాంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలను హక్కున చేరుకుని రాజ్యాధికారం ఇచ్చిన ధాఖలు లేదన్నారు.మన ముఖ్యమంత్రి అందరికి క్యాబినేట్లోనే హోదా కల్పించారన్నారు.ఏ రాష్ట్రంలో అభివృద్ధి జరగని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్రాన్ని ఎకతాటిపై తీసుకుని వస్తున్నారన్నారు. నియోజకవర్గానికి ప్రతినిత్యం వహిస్తున్న వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డికి ఆయన జిల్లా పరిషత్ చైర్మన్గా ఉన్నప్పటినుండి మంచి సంబంధాలు ఉన్నాయన్నారు.నేను వెళ్లిన సామాజిక సాధికారత యాత్రకు వెళితే ఇలాంటి జనసంద్రోహం ఎక్కడా చూడలేదని మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డిపై ప్రశంసలు కురిపించారు. ఈ నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి మరళా ఆయనను మంత్రివర్గంలో కుర్చోబెట్టిన తర్వాత ఈ నియోజకవర్గంలో జరిగే విజయోత్సవ సభకు హాజరవుతానని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి తండ్రి దివంగతనేత రాజశేఖర్రెడ్డి అడుగుజాడల్లోనే ఆంధ్రరాష్ట్రాన్ని పరిపాలిస్తుండటం ఎంతో గొప్ప విషయమన్నారు.ప్రతిపక్ష పార్టీలు,ఎల్లో మీడియాలు వైసీపీ ప్రభుత్వంపై బురదజల్లడం జరుగుతుందన్నారు.బహిరంగ సభకు వచ్చిన జనం వెళ్లిపోయిన తర్వాత ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చేలా మభ్యపెడుతున్నారని ఇప్పటికైనా మీడియా సంస్థలు మారాలని ఆయన అన్నారు.అనంతరం రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్రావు మాట్లాడుతూ టిడిపిలో 30సంవత్సరాలు పనిచేశానని ఎక్కడా కూడా అవినీతి ఆరోపణలకు పాల్పడలేదని,స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పిలిచి నాకు రాజ్యసభ సీటు కేటాయించడం జరిగిందన్నారు.టిడిపిలో ఉంటే ఎవరికీ గౌరవం ఉండదని,వైసీపీలో ప్రతి ఒక్కరికీ గౌరవం ఉంటుందని దానికి ప్రత్యక్ష సాక్షం నేనేనన్నారు.ప్రతి పిల్లలకి ఇంగ్లీష్ మీడియం నేర్పించాలనే సంకల్పంతో నాడు-నేడు ద్వారా స్కూల్స్ అభివృద్ధి చేసి ఒక నూతన అధ్యయనాన్ని తీసుకుని రావడం జరిగిందన్నారు.ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డిని ఆశీర్వదించి కాకాణి గోవర్ధన్రెడ్డి నియోజకవర్గంలో బంపర్ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను,నాయకులను,అభిమానులను ఆయన కోరారు.అనంతరం తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి మాట్లాడుతూ చట్టసభల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలను కూర్చోబెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నిర్వర్తించారన్నారు.రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.దివంగత మాజీముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి హయాంలో ప్రతి పేదవాడు ఇబ్బంది పడకూడదు అనే దృడమైన సంకల్పంతో ఫీజ్ రీయంబర్స్మెంట్ అలాగే ప్రతి పేదవాడికి ఆరోగ్యశ్రీ పథకం,డబ్బుతో సంబంధం లేకుండా అన్నికులాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేయడం ఆయనకు సరిసాటి అన్నారు.ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు పొందినా ఒరిగేది లేదన్నారు.అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి మాట్లాడుతూ ఈ బస్సు యాత్రకు ఇంత పెద్దఎత్తున అభిమానులు,కార్యకర్తలు,నాయకులు తరలిరావడం చాలా సంతోషంగా ఉందన్నారు.స్వచ్ఛందంగా ఇంతమంది ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ ప్రభుత్వ పాలకు ఆకర్షితులై సీఎం జగన్మోహన్రెడ్డి తన ఇంటి బిడ్డగా చూసుకుంటున్నారని దానికి జనసందోహమే సాక్షమన్నారు.ఎన్ని రాజకీయ పార్టీలు కలిసి వచ్చిన ప్రజల అందదండలు ఉన్నంతకాలం జగన్మోహన్రెడ్డి ఎవరూ ఏమి చేయలేరన్నారు.విడతల వారీగా 3వేల రూపాయల పెన్షన్ ఈ రోజు అవ్వతాతల చేతుల్లో పెడుతుంటే వారి కళ్లలో ఆనందం చూస్తున్నామనారు.రైతులకు విత్తనాలు,ఎరువులు కొరత లేకుండా చేసిందన్నారు.2024లో మరళా జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు.జనవాహినిని చూసి టిడిపి నిద్రపట్టదన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి,రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు ఖాధర్భాజా,వైసీపీ సర్వేపల్లి పరిశీలకురాలు కల్పనాలతారెడ్డి,మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్రెడ్డి,సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్రెడ్డి,మునుకూరురవికుమార్రెడ్డి,దువ్వూరు విశ్వమోహన్రెడ్డి,ఎంపీపీ గండవరం సుగుణ,జడ్పిటిసి బండెల వెంకట సుబ్బయ్య,కోఆప్షన్ సభ్యులు జమీల్,వైసీపీ యూత్ మండల అధ్యక్షుడు దువ్వూరు తేజారెడ్డి,సర్పంచ్లు ఆలపాయ సీనయ్య,స్థానిక సర్పంచ్ లక్ష్మీ,వివిధ ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కూర్మనాద్

సంగం జనవరి 6 ప్రభాతవార్త సంగం మండలంలో ని సాయినగర్లో ఉన్న అంగన్ వాడీ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా తల్లులకు పౌష్టికాహారం అందుతుందా లేదా అని తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్నందు వల్ల తల్లులకు,గర్భవతులకు ఎవ్వరికి ఇబ్బంది కలగకూడదని సచివాలయ సిబ్బంది ద్వారా అంగన్ వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.రేషన్ సరుకులు పంపిణీ చేసే వ్యాను ఆయన పరిశీలించారు. రేషన్ బియ్యం బాగున్నాయా లేదా అని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ విషయం ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి వస్తున్నందువల్ల ప్రజలకు బియ్యం త్వరితగతిన ఇవ్వాలని ఆయన సూచరించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటి తహసిల్దారు ప్రవీణ్కుమార్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

అక్రమ తవ్వకాలపై అటవీశాఖ అధికారులు దాడులు

సైదాపురం, జనవరి 6, ప్రభాతవార్త మండల పరిధిలోని సైదాపురం రిజర్వ్ఫారెస్టు ప్రాంతంలోని తిప్పిరెడ్డిపల్లి సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలపై నెల్లూరు అటవీశాఖ రేంజర్ ఎస్.మాల్యాద్రి తన సిబ్బందితో కలిసి శనివారం తెల్లవారు జామున దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు జేసీబీలు, రెండు ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేంజర్ మాల్యాద్రి మాట్లాడుతూ సైదాపురం రిజర్వ్ఫారెస్టులో కొంత మంది వ్యక్తులు యంత్రాలతో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారం రావడంతో జిల్లా అటవీశాఖ అదికారి ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మెరుపు దాడులు నిర్వహించి రెండు జేసీబీలు, రెండు ట్రాక్టర్ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎవరైనా అటవీప్రాంతంలోకి ప్రవేశించి అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఎస్ఓ అమీనయ్య, శేషయ్య, ఫారెస్టు బీట్ ఆఫీసర్లు గిరిజా, విజయ్, రఫీ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలు తనిఖీ చేసిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్,జనవరి6,ప్రభాతవార్త నెల్లూరు నరగపాలక సంస్థ పరిధిలోని స్థానిక 53/1 వెంకటేశ్వర పురం,54/1 లంగర్తోట,54/2 జనార్ధన్రెడ్డి కాలనీ,54/3 బర్మాషెల్గుంట వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్మర్మత్ శనివారం తనిఖీచేశారు.ఈ సందర్భంగా సచివాలయాల పరిధిలోని వైయస్సార్ పెన్షన్ యోజన లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను అందజేశారు. అనంతరం సచివాలయాల్లోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు,నోటీస్బోర్డు,హాజరు రిజిస్టర్,స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయాల్లో పెండింగ్లో ఉన్న సేవలను గడువులోగా పూర్తి చేయాలని,సాంకేతిక అంశాలపై కార్యాలయం నుండి నేరుగా సూచనలు,సలహాలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్డిజి సర్వే,భూహక్కు సర్వే,ఏపిసేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి,సూచించిన యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని తెలిపారు.స్పందన,జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు,ఆస్తిపన్ను,యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని,తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు.

నడివీధి పోలేరమ్మ జాతరకు సర్వం సిద్ధం

కావలి, జనవరి 6 ప్రభాతవార్త కావలి పట్టణం పాతవూరులో వేంచేసి వున్న శ్రీశ్రీశ్రీ నడివీధి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి సహాయ సహకారాలతో నడివీధి పోలేరమ్మ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం కావలి వన్టౌన్ సిఐ రాజేష్, రూరల్ సిఐ శ్రీనివాసరావుగౌడ్లు జాతర మహోత్సవానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చలు జరిపారు. నడివీధి పోలేరమ్మ ప్రాంతం భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడుతున్నారు. పోలీస్ బందోబస్తు మధ్య నడివీధి పోలేరమ్మ జాతర ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 7వ తేది నుంచి 10వ తేది వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 7వ తేది రాత్రి 9 గంటలకు శక్తి అమ్మవారి జాతర లేతోటమ్మ గుడి వద్ద నుండి బయలుదేరి గాలిగంగమ్మ గుడి వద్దకు చేరుతుంది. అక్కడ నుంచి పెద్దపవని బస్టాండ్ మండపం వద్దకు చేరి, అక్కడి నుండి శక్తి అమ్మవారిని పాతవూరు పోలేరమ్మ అరుగు వద్ద వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. నడివీధి శక్తి జాతర చేస్తారు. 8వ తేది వేకువజామున 3 గంటలకు శక్తి అమ్మవారిని ఉత్తరపు దిక్కుగా సాగనంపుతారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 9వ తేది రాత్రి 9 గంటలకు పోలేరమ్మ జాతర లేతోటమ్మ గుడి వద్ద నుండి ప్రారంభమవుతుంది. గాలిగంగమ్మ గుడి మీదుగా పెద్దబస్టాండ్ మండపం అక్కడి నుండి శ్రీ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగిస్తారు. నడివీధి నిలిపి జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పిండి దీపారాదన నివేదన చేస్తారు. 10వ తేది ఉదయం 8 గంటలకు పాతవూరు అక్కమ్మ బావి సెంటర్ నుండి ముత్తయిదవులచే నడ్డి, పొంగళ్లు, తప్పెట్లు, మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. అమ్మవారి దర్శనం సాయంత్రం 3 గంటల వరకు వుంటుంది. అనంతరం అమ్మవారిని ఊరేగింపుగా కావలి పాపిరెడ్డి చెరువుకు సాగనంపుతారు. భక్తులు,ప్రజలు వేలాదిగా తరలివచ్చి జాతర మహోత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

నడివీధి పోలేరమ్మ జాతరకు ఎమ్మెల్యే దంపతులు అంకురార్పణ...

కావలి పాతవూరు నడివీధి పోలేరమ్మ జాతర మహోత్సవాలకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు అంకురార్పణ చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నడివీధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో పూజలు నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట రమణ,పట్టణ సిఐ రాజేష్, విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్కుమార్రెడ్డి, ప్రముఖ రియల్టర్, వైసిపి నేత జనిగర్ల మహేంద్రయాదవ్, కాటా వెంకారెడ్డి, ఈతముక్కల బాలమురళిరెడ్డి,దొడ్ల మనోహర్రెడ్డి, కాటా శ్రీనివాసులరెడ్డి, ఈతముక్కల చంద్రశేఖర్రెడ్డి (చందు), తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి

కలువాయి జనవరి 6 ప్రభాతవార్త : కలువాయిలో ఏపిటిఎఫ్ భవనం నందు శనివారం మార్పు బలకృష్ణమ్మ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ శాసనమండలి సభ్యునిగా ఉపాధ్యాయ ఉద్యమకర్తగా ఉపాధ్యాయులకు ఎంతో సేవ చేసి అద్యక్షునిగా రాష్ట్ర బాద్యతలను నిర్వహించారని ఎపిటిఎప్ సభ్యులు తెలిపారు. 1974 నుండి 1985 వరకు శాసనమండలి సభ్యునిగా సేవలందించారని అన్నారు. ఈ సందర్భంగా పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.వి మురళీకృష్ణ,అధ్యక్షులు నాపా నాగరాజు,ఎస్‌కె రఫీ, పి నందకిషోర్, తదితరులు పాల్గోన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవిన్యూ గ్రామసభ పెనుబల్లి గ్రామప్రజల హర్షం

బుచ్చి జనవరి 6 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామంలో తహసిల్దారు సుధీర్ రెవిన్యూ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ ఆదేశానుసారం పెనుబల్లి గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రీసర్వే జరిగిన గ్రామాలలో ఈ రెవిన్యూ గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో రెవిన్యూ సభలను నిర్వహిస్తున్ననట్లు ఆయన తెలిపారు. 5 వ తేది నుండి 10 వ తేది వరకు రెవిన్యూ సభలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 11 గ్రామాలలో రెవిన్యూ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీ సర్వేలో సాధాభైనమా సమస్యలు, 13 ఎ అగ్రిమెంటొపై పాసుపుస్తకాలు ఇచ్చే విషయంలో సబ్‌రిజిస్టార్ వద్ద కి పంపి దాని విలువ కట్టించి వారిని కూడా వెబ్‌ల్యాండ్‌లో తీసుకొని రావడం జరుగుతుందని చెప్పారు.పేరు మార్పులు, పలు రెవిన్యూ సమస్యలు వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామసర్పంచ్ ఓడా పెంచలయ్య మాట్లాడుతు గత నాలుగురోజుల క్రితం పెనుబల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చినప్పుడు జిల్లా కలక్టర్ దృష్టికి గ్రామంలో పలువురు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించిన ఆయన పెనుబల్లి గ్రామంలో మొదటగా గ్రామసభను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు.అలాగే ఈవిషయాన్ని జిల్లా ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన కూడా స్పందించారు అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తహసిల్దారుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పెనుబల్లి గ్రామస్తులు రెవిన్యూ సభను పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు విజయ్‌కుమార్, ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ, ఆర్ఐ సాగర్,విఆర్ఒ పార్దసారది,వైసిపినాయకులు రఘురామయ్య

ముత్తుకూరు కు వెళ్ళిన వైకాపా నేతలు

మనుబోలు,జనవరి 6,ప్రభాతవార్త : మనుబోలు మండలంలోని వివిధ గ్రామాల నుండి శనివారం సాయంత్రం ముత్తుకూరు బస్సు యాత్రకు వెళ్ళి వచ్చారు.రాష్ట్ర వ్యవసాయా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి నాయకులు,కార్యకర్తలు సామాజిక సాధికార యాత్రలో పాల్గొన్నారు.మనుబోలు నుండి కడివేటి చంద్రశేఖర్ రెడ్డి,ముంగర రవీందర్‌రెడ్డి,దాసరి భాస్కర్‌గౌడ్,కట్టువవల్లి నుండి గుండాల ఆదినారాయణ, జానకిరామిరెడ్డి ,అక్కంపేట నుండి నారపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి,వీరంపల్లి నుండి జెట్టి సురేం దర్‌రెడ్డి, మడమనూరు నుండి మారంరెడ్డి ప్రదీప్ రెడ్డి,జట్లకొండూరు నుండి ఆవుల తులసీరామ్ యాదవ్ కాగితాల పూరు నుండి చెముడుగుంట ఏడుకొండలు,కొమ్మలపూడి సర్పంచ్ వేణుగోపాల్ ,గురువిందపూడి నుండి మన్నేమాల సుధీర్ రెడ్డి,బద్దేపోలునుండి సర్పంచ్ శశిరెడ్డి,పిడూరుపాలెం నుండి మల్లికార్జునరెడ్డి, వెంకన్న పాలెం అడపాల శివకుమార్‌రెడ్డి వాసిరెడ్డి రామిరెడ్డి ,యాచవరం నుండి చల్లా నవకోటి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు వెళ్ళి వచ్చారు.

వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పంపిణీ

సైదాపురం, జనవరి 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని సైదాపురం, రామసాగరం గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర శనివారం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం కింద సైదాపురంలోని పీకేఎన్ హెచ్‌పీ గ్యాస్ గ్రామీణ్ వితరక్ వారి సౌజన్యంతో అర్హులైన వినియోగదారులకు వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జీ ఎస్ఎస్ఆర్ నాయుడు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రజలకు అధికారులు వివరించాలని అన్నారు. ఉజ్వల యోజన కింద కొత్తగా 75లక్షల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, వికసిత భారత్ సంకల్ప యాత్ర జిల్లా నోడల్ అధికారి శివకుమార్, హెచ్‌పీసీఎల్ కంపెనీ డీజీఎం అశ్విని కుమార్ అగర్వాల్, పీకేఎన్ హెచ్‌పీ గ్యాస్ అధినేత పార్థసారది, వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి, గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, రామసాగరం సర్పంచ్ వెంకటరత్నమ్మ, ఏపీఎం రాధమ్మ, సీనియర్ సేల్స్ ఆఫీసర్ అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు శశిఇంద్రాని, నరేంద్ర, హెచ్‌పీసీఎల్ సీనియర్ సేల్స్ ఆఫీసర్ అశోక్‌కుమార్, గ్యాస్ ఏజన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు

వరికుంటపాడు,జనవరి 6,ప్రభాతవార్త : మండలంలోని గువ్వాడి గ్రామంలో శనివారం కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.వివిధ ఆరోగ్య సమస్యలపై 140 మంది గ్రామస్తులు డాక్టర్ ను సంప్రదించి,వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం ఉచితంగా మందలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కాకర్ల ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఆయన చేస్తున్న వివిధ రకాల సేవలను కొనియాడారు.ఈ కార్యాక్రమములో స్థానిక నాయకుడు మైనంపాటి మాల్యాద్రి ,గ్రామస్తులు పాల్గొన్నారు.

గోదాముల నిర్మాణాలకు సహకరించాలి

వింజమూరు ,జనవరి6,ప్రభాతవార్త : వింజమూరు మండల రైతులకు సాగుచేసిన పంటలను విపత్కర పరిస్థితుల్లో భద్రపరచుకునేందుకు మండలానికి రెండు గోడౌన్ల నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా సహకార శాఖ అధికారిణి సుధాభారతిని వింజమూరు పిఏసిఎస్ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి కోరారు. వింజమూరు, కలిగిరి, కొండాపురం మండలాల్లో అధికశాతం రైతులు శనగ, మినుము, వరిపంటలను సాగుచేస్తుంటారని పంటలకు సరైన గిట్టుబాటు ధర లేని సమయంలో దాచుకునేందుకు గోడౌన్లు అవసరమై ఉన్నాయన్నారు. ఈ ప్రాంత రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గోడౌన్ల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. సొసైటికి కొత్తపథకాల గురించి చర్చించారు.

ముంచుకొస్తున్న కరోనా ముప్పు..అప్రమత్తత ఎంతో అవసరం

కావలిలో మెరుపుమూక నృత్యాలతో అవగాహన

కావలి, జనవరి 6 ప్రభాతవార్త : దేశంలో కరోనా మరణాలు మళ్లీ సంభవిస్తున్నాయని, అప్రమత్తత ఎంతో అవసరమని కావలి రోటరీ క్లబ్ ప్రముఖులు, శ్రీ లక్ష్మి ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ డాక్టర్ కె.మాధవరెడ్డి తెలిపారు. శనివారం శ్రీ లక్ష్మి విద్యాసంస్థలకు చెందిన ఫిజియో థెరిపి నర్సింగ్ విద్యార్థులు మెరుపుమూక నృత్యాలతో కరోనాపై అవగాహన కల్పించారు. పట్టణంలోని పాతవూరు, కృష్ణుడు బొమ్మ సెంటర్, ఆర్టీసి బస్టాండ్, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లలో విద్యార్థులు ఫ్లాష్ మోబ్‌తో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్ని కావలి ప్రముఖ రియల్టర్, వైసిపి నేత జనిగర్ల మహేంద్ర యాదవ్, ఈతముక్కల చందులు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడారు. గడిచిన 24 గంటల్లో 12 మంది కరోనా వల్ల ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ బులిటెన్ విడుదల చేసిందన్నారు. దేశ వ్యాప్తంగా కొత్తగా 761 కొవిడ్-19 కేసులు నమోదయ్యాయన్నారు. కేరళలో 1249 క్రియాశీల కేసులు వుండగా కర్ణాటకలో 1240, మహారాష్ట్రలో 914, తమిళనాడులో 190, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్‌లలో 128 చొప్పున నమోదయ్యాయన్నారు. తాజాగా కేరళలో ఐదుగురు,కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారన్నారు. కావలి రెడ్‌క్రాస్,రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో తమ విద్యార్థులు ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డిఎస్పీ వెంకట రమణల సహకారంతో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ కావలి పట్టణంలో నడివీధి పోలేరమ్మ జాతర, కళుగోళ శాంభవి అమ్మవారి ఊరేగింపు లాంటి పెద్ద కార్యక్రమాలలో ప్రజలు, భక్తులు మాస్కులు విధిగా ధరించాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డిపో మేనేజర్ రావూరు శ్రీనివాసులు మాట్లాడుతూ మహా నగరాలకే పరిమితమైన ఫ్లాష్ మోబ్ కావలికి పరిచయం చేసిన విద్యార్థులను అభినందించారు. అలరించిన ఫ్లాష్ మోబ్.ఫిజియో థెరిపి, నర్సింగ్ విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మోబ్ (మెరుపు బృందం నృత్యాలు) ప్రజల్ని ఆకర్షించాయి. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి చైతన్య గీతాలకు నృత్యాలు చేశారు. మాస్క్, సామాజిక దూరం, చేతులు తరుచుగా శుభ్రం చేసుకోవడం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వాలంటీర్లు మాస్కులు పంపిణీ చేశారు.

మున్సిపల్ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి

కావలి, జనవరి 6 ప్రభాతవార్త : కావలి మున్సిపల్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. శనివారం కావలి మున్సిపల్ వర్కర్ల సమ్మె శిబిరంలో ఆయన పాల్గొని మద్దతు ఇచ్చి మాట్లాడారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన తర్వాత తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనా మొండి వైఖరిని విడనాడి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తన్నీరు వెంకటేష్, అధ్యక్షులు ఆదినారాయణ, రవి, రాజేష్, గుంజే అంకయ్య, ప్రభావతి, పద్మ, లక్షమ్మ, శ్రీలక్ష్మి, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, దర్గాబాబు, తదితరులు పాల్గొని మాట్లాడారు.

ప్రజలకు ఇళ్లపట్టాలు ఇవ్వండి సార్

దుత్తలూరు,జనవరి6,ప్రభాతవార్త : దుత్తలూరు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు జిల్లా కలెక్టర్ వారిని కలిసి దుత్తలూరు రెవెన్యూ నెంబర్ 1631లో దాదాపు పాతిక సంవత్సరాలుగా గుడిసెలు,రేకుల షెడ్లు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని కోరారు.కొంతమందికి ఇళ్లపట్టాలు ఇచ్చారు.మరికొంతమందికి ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని కోరడమైనది.ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ తమళనాడు రాష్ట్ర ఇన్‌చార్జి గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ దుత్తలూరు మండలంలోని ఒక స్వర్థపరుడైన వైసీపీ నేత ఒత్తిడి మేరకు స్థానిక అధికారులు భయపడి పేదలను పదేపదే బెదిరిస్తూ అక్కడ 25సంవత్సరాలుగా నివశిస్తున్న సిరిగిరి ఎల్లప్ప అనే పేద కుటుంబాన్ని టార్గెట్ చేసి ఇక్కడ నుండి ఖాళీ చేయండి అని నోటీసులు ఇప్పించడం జరుగుతుందని,ఇలాంటి విషయాలపై జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తు చేసి రిపోర్ట్ తెచ్చుకుని ఎవరైతే రాజకీయ ఒత్తిడి చేసి అధికారులను బెదిరిస్తున్నారు వారిపై చర్యలు తీసుకుని అక్కడ నివసిస్తున్న పేదలకు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు గందపట్ల సింహాద్రి,మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి రమణయ్య మాదిగ,మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షులు బుర్రె అర్జున్ మాదిగ,మాదిగ యువసేన మండల అధ్యక్షులు కోసినపోగు రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, జనవరి 6ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మార్గశిర శనివారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాంతా చార్యులు అభిషేక పూజలను సాంప్ర దాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వి. మల్లికార్జునరెడ్డి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెపై ఎస్మా చట్టం ప్రయోగించిన ప్రభుత్వం

ఉదయగిరి,జనవరి6,ప్రభాతవార్త : ఉదయగిరి మండలంలోని సిడిపివో కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు.దాదాపుగా 26 రోజుల నుండి అంగన్వాడీలు నిర్వపి స్తున్న ధర్నాకు ప్రభుత్వం నుండి ఎలాంటి హామీ రాకపోవడంతో కలసి ఉధ్యమ సంఘాలతో కలిసి ధర్నా నిర్వహిస్తున్నట్లు మండల సిఐటియు నాయకులు తెలిపారు.అంగన్వాడీలునిర్వహిస్తున్న ధర్నాపై ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించడంపై వారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే 6నెలల పాటు రాష్ట్రంలోని ఎవ్వరూ కూడా ధర్నాలు,సమావేశాలు నిర్వహించకూడదని,ధర్నాలు నిర్వహిస్తున్న వారి స్థానంలో వేరే వారిని ఉద్యోగస్తులుగా తీసుకునే హక్కు రాష్ట్రప్రభుత్వానికి కలుగుతుందని,అందుకే ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెపై నిషేదం విధించిందని తెలిపారు.అంగన్వాడీల సేవలను అత్యవసర సేవల కిందకి ప్రభుత్వం తీసుకుని వస్తూ ఎస్మా ప్రయోగించిందని కానీ సర్కారు బెదిరింపులకు బయపడేది లేదని స్పష్టం చేశారు.తమ సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని వారు తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమానికిజిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.అజయ్‌కుమార్,ఉదయగిరి ప్రాజెక్టు లీడర్ షేక్.చాంద్‌బేగం,షేక్.రజియా,రైతు సంఘం సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య,కోడే రమణయ్య,కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

అవినీతి అరాచకపాలను తుదముట్టించడానికి రా కదలి రా

ఉదయగిరి,జనవరి6,ప్రభాతవార్త : ఉదయగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు శనివారం వత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈకార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రా కదలి రా అనే కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామని సైకోజగన్ రాష్ట్ర ప్రజలను ఎలా లూటి చేస్తున్నాడో ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ ప్రభుత్వంలో మన అక్కచెల్లమ్మలకు మాన,ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని,బిసీలు,ఎస్సీలు,ఎస్టీలు దగాపడ్డారన్నారు.ప్రభుత్వ,ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా వైసీపీ నాయకులు కబ్జాలు చేస్తున్నారని దీంతో రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ గాడి తప్పిందని దీనిని సరైన గాడిలో పెట్టాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు.నాడు అన్న ఎన్‌టిఆర్ తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా అని ఇచ్చిన పిలుపుకు యావత్ ఆంధ్రావని జేజేలో కొట్టిందని ఇప్పుడు అదే నినాదంతో దూసుకుని వెళ్లేలా తెలుగుదేశం పార్టీ కార్యచరణ రూపొందించిందని తెలిపారు.ఈ నెల 29వరకు రాష్ట్రంలోని 22పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు జరగనున్నాయని తెలిపారు.బీసీకలు ఏమి చేశారని బీసీ సాధికార యాత్ర చేపడతారని ఆయన ఎద్దేవా చేశారు.వైసీపీ పాలనలో దాదాపు 55.5శాతంఉన్న బీసీలు,మైనార్టీలను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేసిందన్నారు.బీసీలు బలహీనులు కాదు బలవంతులనే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్ధాతమని తెలిపారు.వైకాపా పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించేందుకే టిడిపి జయహో బీసీ అనే కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తామన్నారు.సంక్షేమ పాఠశాలల్లోచదువుతున్న వందలాదిమంది బీసీ విద్యార్థులు నాలుగేళ్లగా అస్వస్థతకు గురిఅవుతున్నా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నీరు,ఆహారం కలుషితమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు.తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మాన్యఫెస్టోలు అమలు చేసిన పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు.వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు పెరిగాయని,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ రక్షణ చట్టం తరహాలో బీసీ రక్షణ చట్టం తెచ్చి వారికి తెలుగుదేశం అండగా నిలబడుతుందన్నారు.ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగిన రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలకు,టిడిపి కార్యకర్తలకు,అభిమానులకు,ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జగన్ అనే ముఖ్యమంత్రి సైకో పాలన చేస్తున్నాడని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలనిఅవినీతి అరాచక పాలన తుదిముట్టించడం మన కర్తవ్యమన్నారు.నాలుగున్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్థి పలకాల్సి న సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పెంచల్‌బాబుయాదవ్,మండల కన్వీనర్ బయన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు సంక్రాంతి కానుక

మర్రిపాడు,జనవరి 6,ప్రభాతవార్త : సాహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నందవరం మోడల్ స్కూల్, నందవరం, పోలిరెడ్డిపల్లి, కం పసము ద్రం,టిఎన్ పేట, చుంచు లూరు, కదిరినా యుడుపల్లి ఉన్నత పాఠశాలలోని తల్లి ,తండ్రి లేని విద్యార్థులకు శనివారం సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు కటారి రమణయ్య మాట్లాడుతూ తల్లి దండ్రులు లేని పిల్లలలో ధైర్యం నింపడానికి ,వారు జీవితంలో స్థిరపడే వరకు సహాయ సహకారాలు అందించడానికి నిష్ బిట్ సాఫ్ట్వేర్ కంపెనీ అధినేత పడవల నాగేశ్వరరావు సాహో ఫౌండేషన్ ను ఏర్పాటు చేశారనీ ,ఈ ఫౌండేషన్ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలనీ అన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమములో సంస్థ వ్యవస్థాపకులు పడవల నాగేశ్వరరావు,సునీత దంపతులు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో విశ్రాంత ఎంఈఓ జోన్న సత్యనారాయణ,సాహో ఫౌండెషన్ సభ్యులు కలిశెట్టి రాజేంద్రకుమార్,దువ్వూరు రవికుమార్,గంగాధర్,సుధాకర్ నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మినారాయణ,విద్యాకమీటీ చైర్మన్‌చిట్టెం రాధ,ఆయా ఉన్నత పాఠశాలల ప్రధనోపాధ్యాయులుసుధాకర్,రవి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి

చేజర్ల జనవరి 6 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో శనివారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా జడ్‌పిటిసి సభ్యులు పీర్ల పార్దసారది చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంకోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యారంగానికి పెద్దపీట వేశారని ఆయన ప్రశంసించారు. నాడు,నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని ఆయన స్పష్టం చేశారు. అలాగే భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేయడం,ట్యాబ్‌లు పంపిణి చేసి ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా 8 వతరగతి విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి.వి రమేష్‌బాబు, ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

శంకరయ్య గౌడ్ చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ

తోటపల్లిగూడూరు, జనవరి 6, ప్రభాతవార్త : మండలంలోని అనంత పురం, వరకవిపూడి సచివాలయం పరిధిలో శనివారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెరిగిన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా, పేద బడుగు వర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పింఛన్లు అంచెలంచలుగా పెంచి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన వాగ్దానం మేరకు జనవరి నుంచి రూ.3వేలు పెంచడం, రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా ఆయన తెలిపారు. వరకవిపూడి సర్పంచ్ సీనియర్ వైకాపా నేత ఇసనాక రమేష్‌రెడ్డి, సంపూర్ణ సహకారంతో పాటు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కృషి ప్రధాన కారణంగా పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయన క్యాబినెట్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రిగా మరోసారి బాధ్యతలు చేపట్టగలరన్న సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నేతలు ఉప్పల అమరేంద్ర గౌడ్, నిడిగుంట మల్లిఖార్జున, పంచాయతీ కార్యదర్శి శివజ్యోతి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

దళిత, గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థుల కష్టాలు

కావలి, జనవరి 6 ప్రభాతవార్త : దళిత, గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో చదువుకుంటున్న విద్యార్థుల కష్టాల్లో వున్నారని వారిని వెంటనే కాపాడాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ హాస్టల్స్‌లో విద్యార్థులకు పడుకునేందుకు దుప్పటి లేక ప్లెక్సీలు తెచ్చుకుని వాటిపై పడుకుంటున్నారని త

మాటతప్పని నేత జగన్ మోహన్‌రెడ్డి

బుచ్చి జనవరి 6 ప్రభాతవార్త మ్యానిపెస్టోలో చెప్పిన విధంగా విడతల వారిగా పెన్షన్‌ను పెంచి 3 వేల రూపాయాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని బుచ్చిరెడ్డిపాళెం 9 వవార్డు కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డిప్రశంసించారు. 3 వేల రూపాయాలు పెన్షన్ లబ్దిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ది సంక్షేమపథకాలను గుర్తుపెట్టుకొని మరో మూడు నెలలో రానున్న ఎన్నికలలో ఆయనను మరోసారి గెలిపించాలని,అలాగే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట వైసిపి నాయకులు ప్రమీల మ్మ,మల్లికార్జునరెడ్డి,సాయిబాబా పాల్గొన్నారు.

గ్రామాల్లో పెన్షన్లు పంపిణీ

బిట్రగుంట, జనవరి 6 ప్రభాతవార్త బోగోలు మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుకను వైసిపి నేతలు,గృహ సారధులు వాలంటీర్లతో కలిసి పంపిణీ చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.

ఐసిడిఎస్ పోషక వస్తువులు పంపిణీ

బిట్రగుంట, జనవరి 6 ప్రభాతవార్త బోగోలు మండలంలో శనివారం 16 గ్రామ సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బందిచే అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భవతులకు పోషక విలువలతో కూడిన వస్తువులు పంపిణీ చేశారు. గత 27 రోజులుగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నాలు చేపడుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా సచివాలయ సిబ్బంది చేత వీటిని పంపిణీ చేయడం జరిగింది.

17న కొండబిట్రగుంటలో బ్రహ్మోత్సవాల వేలం పాటలు

బిట్రగుంట, జనవరి 6 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈ ఏడాది మార్చి 19 నుండి 25వ తేది వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి వేలం పాటలు ఈ నెల 17వ తేదిన దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. వేలం పాటలకు సంబంధించి పాటలలో పాల్గొనే ఆసక్తి కల్గిన వారు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

కొండబిట్రగుంటలో వైభవంగా ఊంజల్ సేవ

బిట్రగుంట, జనవరి 6 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలతో పాటు ఊంజల్ సేవ,సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడాచేపట్టారు.ఈ కార్యక్రమంలోధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు పాల్గొన్నారు.

బుక్ ఆఫ్ రికార్డ్స్ పురష్కారాలకు దరఖాస్తులు చేసుకోండి

కావలి రూరల్, జనవరి 6 ప్రభాతవార్త తెలుగు సంస్కృతి సేవా ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి, యోగి వేమన జయంతిలను పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషి చేసిన వారికి జాతీయ నవస్ఫూర్తి, నవకీర్తి, లెజండరీ పురస్కారాలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు వాస్తుబ్రహ్మ డాక్టర్ మాచవరం గౌరీశంకర్ తెలిపారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రి, అవదానం,విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగా, డోలక్ హార్మోనియం, భజన కళ, సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ పురస్కారాల దరఖాస్తులకు చివరి తేది ఫిబ్రవరి 5వ తేది అని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేది విజయవాడలో పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 7382592852, 9985275385 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

కావలి రూరల్ సిఐ శ్రీనివాసరావుని సత్కరించిన ఫూట్ మర్చంట్స్ నేతలు

కావలి రూరల్, జనవరి 6 ప్రభాతవార్త కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాటూరి శ్రీనివాసరావు గౌడ్‌ను కావలి మాజీ కౌన్సిలర్, కావలి ఫుట్ మర్చంట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షులు, వైసిపి యువనాయకులు దర్శిగుంట మహేంద్రలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకె అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. సిఐతో వారు కొంతసేపు మాట్లాడారు.

యాకోబు కుటుంబాన్ని ఆదుకున్న మాతంగి కృష్ణ

నెల్లూరు టౌన్, జనవరి 6, ప్రభాతవార్త 23వ డివిజన్ జనగణమన సంఘం పాత వేదాయపాలెం నందు నివసిస్తున్న యాకోబు అనే వ్యక్తి ఉన్నత చదువులు చదివే సమయంలో క్యాన్సర్ వ్యాధి సోకడంతో ఎడమ కాలువ తొలగించడం జరిగింది. ఇంటికి పెద్ద దిక్కు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన స్థానిక నాయకుడు తాడిపర్తి బ్రది టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణకి సమాచారం తెలిపారు. వెంటనే స్పందించి కృష్ణ యాకోబు కుటుంబానికి ఒక నెల కుటుంబం నడవడానికి నిత్యవసర వస్తువులు, కూరగాయాలు, బియ్యం అందజేసి వారు పడుతున్న బాధలను తెలుసుకొని అమ్మ ప్రేమ ట్రస్టు మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వరదరాజులు, రమేష్ నాయుడు, టీడీపీ బీసీ సెల్ రూరల్ నియోజకవర్గం ఇర్గనైజర్ సెక్రటరీ మళ్ళీ సుబ్బారాయుడు, సురేంద్ర, కే.రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దర్గా మిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంలకు శిక్షణ

నెల్లూరు(విద్య), జనవరి 6, ప్రభాతవార్త జిల్లా కేంద్రమైన నెల్లూరు పొదలకూరు రోడ్డు దర్గా మిట్టలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భేటీ పడావో భేటీ బచావో కార్యక్రమంపై ఒక్క రోజు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ప్రధానోపాధ్యాయులకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర బాలల సంరక్షణ పథకం ద్వారా భేటీ బచావో భేటీ పడావోలో భాగంగా ఈ ట్రైనింగ్‌ను నెల్లూరు నందు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిసోర్సు పర్సన్‌గా విద్యాశాఖ నుంచి రాంకుమార్ ఆరోగ్య నుండి బి.శ్రీనివాస్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ టి.మాధవి, జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు వి.చిన్నయ్య, సమత, పావని, జోష్ణ పాల్గొని బాల్య వివాహాలు బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

రూ.1800 పెంచిన టీడీపీ.. జగన్ పెంచింది రూ.750లు

నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త– వైద్యం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఐదేళ్లలో పింఛన్లు రూ.1800 పెంచితే జగన్ రెడ్డి పెంచింది కేవలం రూ.750 మాత్రమేనని టీడీపీ టీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర పేర్కొన్నారు.శనివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రాఘవేంద్ర విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు ఐదేళ్లలో రూ.20 లక్షల కొత్త పెన్షన్లు ఇస్తే జగన్‌రెడ్డి పెంచింది రూ.10లక్షలు మాత్రమేనని, అబద్దం తప్ప నిజంమాట్లాడలేని ముఖ్యమంత్రి ఉండటం, రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని రాఘవేంద్ర ధ్వజమెత్తారు. అధికారంలోకి వస్తే రూ.3వేలు పెన్షన్ ఇస్తానని నమ్మించి వంచించిన జగన్‌రెడ్డి పెన్షన్ల గురించి మాట్లాడే నిజాలు చెప్పే ధైర్యం ఉందా అని నిలదీశారు. రూ.3వేల పెన్షన్‌పై మాట మార్చి ఒక్కొక్కరికి రూ.30వేలు ఎగనామం పెట్టారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 ఉన్న పెన్షన్ 2019 నాటికి రూ.2వేలు చేశారు. అంటే ఐదేళ్లలో రూ.1800 పెంచారు. పెన్షన్ లబ్దిదారుల సంఖ్య 34 లక్షల నుంచి 54.25 లక్షలకు పెంచారు. జగన్‌రెడ్డి ఇప్పటి వరకు పెంచింది రూ.750లు మాత్రమే అయినా సిగ్గు లేకుండా ఉద్దరించానని చెప్పుకుంటున్నాడు. చంద్రబాబు ఐదేళ్లలో రూ.7లక్షల కోట్ల బడ్జెట్ మాత్రమే ఉన్నప్పటికి రూ.20లక్షల మందికి కొత్తగా పెన్షన్లు ఇచ్చి, పెన్షన్ మొత్తాన్ని కూడా రూ.1800 వరకు పెంచారు. రూ.12లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ఖర్చు చేసిన జగన్‌రెడ్డి ఐదేళ్లలో కొత్తగా ఇచ్చిన పెన్షన్లు 10 లక్షలు మాత్రమే, పెంచింది రూ.750 మాత్రమే. చరిత్రలో తొలిసారిగా కిడ్నీ, తలసేమియా, దప్పు కళాకారులు, మత్స్యకారులు, చెప్పులు కుట్టే వారికి పెన్షన్ ఇచ్చింది చంద్రబాబే. జగన్‌రెడ్డి రద్దు చేయడం తప్ప కొత్తగా ఎం చేశారో సమాధానం చెప్పాలని రాఘవేంద్ర డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్

వరికుంటపాడు, జనవరి 6,ప్రభాతవార్త : మండలంలోని జడదేవి గ్రామంలో ఉన్న అంగన వాడీ,ప్రాధమిక పాఠశాలను శనివారం తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున ఆకస్మికంగా తనిఖీ చేసి,పలు రికార్డులను పరిశీలించారు. అంగన్ వాడీ,పాఠశాలలో విద్యార్థులకు అందించే గుడ్లు ను పరిశీలించారు.అంగనవాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు,గర్భిణీలకు,బాలింతలకు అందే పౌష్టికాహారం పంపిణీ చేశారో లేదో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ కోసం నియమింపబడ్డ ఎఎన ఎం ను అడిగితెలుసుకున్నారు.ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అంగన్‌వాడీకేంద్రాన్ని నిర్వహించాలనీ సూచించారు.అనంతరం ప్రాధమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థుల హాజరుకు ,అందించే గుడ్ల సంఖ్యలో తేడాను గుర్తించి ఉపాధ్యాయురాలను ప్రశ్నించారు.రికార్డులు నిర్వహణ సరిగా లేదని ,పూర్తి స్థాయిలో రికార్డులను సిద్దం చేసుకోవాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో విఆర్ఓ లు కేశవమూర్తి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

కోవూరు, జనవరి 6ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడులో ఉన్న యార్డ్‌లో జనవరి 2వ తేది నుంచి 7వ తేది వరకు 4866 టన్నుల యూరియా రావడం జరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం రైతుభరోసా కేంద్రంలో శనివారం రైతులకు యూ రియా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 11వ తేది మరో 12900 టన్నుల యూరియా వస్తుందని, ఆదివారం క్రిబ్‌కో యూరియా 2600 టన్నులు వస్తుందని, రైతులు యూ రియా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యంగా రైతులు 2వ దశ యూరియా మాత్రమే ప్రస్తుతం కొనుగోలు చేయాలన్నారు. తరువాత వచ్చే ర్యాక్‌లో 3వ దశ యూరియా కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ప్రధానంగా రైతులు యూరియాను శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన మేరకు ఒక ఎకరానికి మూడు దఫాలుగా 105 కిలోలు మాత్రమే వాడుకోవాలన్నారు. అధిక యూరియా వాడడం వలన అగ్గి తెగులు, పాముపొడ తెగులు సోకే అవకాశం ఉంటుందన్నారు. 3వ దశలో పొటాష్ ఎరువును 17 కిలోలు ఒక ఎకరానికి తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

కోవూరు, జనవరి 6ప్రభాతవార్త : ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జనవరి 9వ తేదిన జరిగే తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రా కదలి రా అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వైసీపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు సైతం ఆకాశాన్నంటుతున్నాయన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు దోచుకోవడమే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. టీడీపీ మానిఫెస్టోలో అమలు చేసిన సూపర్-6 పథకాలపై ప్రజలకు మరింత అవగాహన చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ అవి వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంవత్సరానికి 3 సిలెండర్లు ఉచితంగా అందజేసేలా చర్యలు తీసుకోవడమే కాకుండా మహిళలందరికీ ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కూడా చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సైకో పాలనలో అన్ని నియోజకవర్గాలతో పాటు మండలాల్లో కూడా మినీ సైకోలు తయారయ్యారన్నారు. ప్రజలు కూడా ఈ ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కృష్ణచైతన్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, రవీంద్రరెడ్డి, శ్రీధర్, సుబ్బారెడ్డి, వెంకటరమణమ్మ, శ్రీహరితో పాటు జనసేన నేతలు అల్తాఫ్, తదితరులు ఉన్నారు.

కోవూరు సీఐను అభినందించిన నేతలు

కోవూరు, జనవరి 6ప్రభాతవార్త : కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి సీఐ టివి శ్రీనివాసరావును శనివారం మండల పరిషత్ అధ్యక్షురాలు టి.పార్వతి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్ శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. అదేవిధంగా జెడ్పీటీసీ శ్రీలత , ప్రసాద్ దంపతులు, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, గంగవరం గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉపసర్పంచ్ మోషా, తదితరులు శాలువాతో ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

గంధ మహోత్సవంలో పసుపులేటి దంపతులు ప్రత్యేక ప్రార్థనలు

కావలి రూరల్, జనవరి 6 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం ఆనెమడుగు గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన గంధ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్, ఆయన సతీమణి సుగుణమ్మలు పాల్గొన్నారు. పసుపులేటి సుధాకర్‌కు దర్గా కమిటీ నిర్వాహకులు గుర్రంపై ఘన స్వాగతం పలికారు. దర్గాలో పసుపులేటి దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో,అష్టఐశ్వర్యాలతో వుండాలని ప్రార్థనలు చేశారు. పసుపులేటి దంపతులను దర్గాకమిటీ వారు దుశ్శాలువాలతో,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పసుపులేటి దంపతులు వచ్చి బాబా ఆశీస్సులు తీసుకోవడంతో దర్గా కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

పదేళ్లుగా జీతాలు ఇవ్వలేదు.. ఎలా బ్రతకాలి

కోవూరు, జనవరి 6ప్రభాతవార్త : కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులకు గత పదేళ్లుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని కార్మికులు ఎన్. వెంకయ్య, అమానుల్లాఖాన్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని అప్పట్లో పాద యాత్ర సందర్భంగా కలిశామని, ప్రభుత్వం రాగానే జీతాలు ఇస్తామని చెప్పినా ఇంతవరకు అవి అమలు కాలేదన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని రాజ్యసభ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి దృష్టికి, కోవూరు ఎమ్మెల్యే ప్రస న్నకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గత 10 సంవత్సరాలుగా జీతాలు రాక తమ కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇప్పటికే అనేకమంది కార్మికులు మృతిచెందారని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ బాధలను పట్టించుకోవాలని వారు కోరారు. కార్మికులు కె. రాఘవయ్య, శ్రీరాములు, మాల్యాద్రి, శ్రీనివాసులు, తదితరులు, ఉన్నారు.

మండల స్థాయి పోటీలను విజయవంతం చేయాలి

కోవూరు, జనవరి 6ప్రభాతవార్త : కోవూరు మండలంలో ఈ నెల 10వ తేది నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి పోటీలను సమన్వయంతో విజయవంతం చేసేలా ఫిజికల్ డైరెక్టర్లు, గ్రౌండ్ ఇన్‌చార్జులు, పీఈటీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన గ్రౌండ్ ఇన్‌చార్జులు, పీడీలతో కలిసి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయే గ్రౌండ్‌లో ఏయే పోటీలు నిర్వహించాలనేది ఒక ప్రణాళికాబద్ధంగా తయారు చేసుకోవాలన్నారు. వీటితో పాటు క్రీడలు జరిగే స్థలం, సమయాలను అన్ని గ్రామ సచివాలయ నోటీసు బోర్డులో ఏర్పాటు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. సమన్వయంతో ఈ క్రీడలను విజయ వంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రహీమ్, ఫిజికల్ డైరెక్టర్లు పి. రమణయ్య, దేవిక, డెలీలా, పీఈటీ వెంకటసుబ్బమ్మ తదితరులు ఉన్నారు.

క్రీడాభివృద్ధికి వైసీపీ పాలనలో పెద్దపీట

కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త : గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులందరికీ క్రీడాదుస్తులు, టోపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి ఈ పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. మండలస్థాయిలో వివిధ క్రీడల్లో క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం సచివాలయ స్థాయి వారీగా మండలస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు క్రీడాదుస్తులు, టోపీలను పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీడీవో శ్రీహరి పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డినేతలు ఉన్నారు.,

సామాజిక సాధికార యాత్ర విజయవంతానికి ధన్యవాదాలు

రావూరు,జనవరి 6ప్రభాతవార్త వైయస్ఆర్‌సిపి సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేయడం పట్ల రాపూరు మండల వైయస్ ఆర్‌సిపి నాయకులు పాపకన్ను మధుసూధన్ రెడ్డి రాపూరు మండలంలోని వైసిపి నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలుతెలిపారు. శనివారం రాపూరులోని తెలుగుగంగ అతిధిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో మధుసూధన్ రెడ్డి మండల పార్టీ కన్వినర్ పాపకన్ను దయాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డితో కలసి నిర్వహించినవిలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ తిరుపతి జిల్లా వైసిపి పార్టీ ఆధ్యక్షుడు,రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగిరి నియో జకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార యాత్రకు కనివిని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున ప్రజలు హాజరై సభను విజయవంతం చేసివారికి ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పట్ల వున్న అభిమానాన్ని సాటిచెప్పారన్నారు. త్వరలో జరగబో యేసార్వత్రిక ఎన్నికలలో వెంకటగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి అభ్యర్థిగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అఖండమేజారిటీతో గెలుస్తారని ఆయన తెలిపారు.సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చినప్పటికి సభ అనంతంరం ఖాళీగావున్న కుర్చిలను పోటోలు,విడియోలు తీసి కొన్ని ఛానల్స్ సభకు జనం రాలేదంటూ ప్రచారం చేయడం సరికాదనిఆయన అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికలలో వైయస్ ఆర్‌సిపి విజయం ఖాయమని ఆయన సృష్టం చేశారు.

కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణోత్సవం

పెంచలకోన(రావూరు),జనవరి06ప్రభాత వార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన లోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం పెంచ ల కోనలోని స్వామి వారి ఆస్థానమం డపంలో శనివారం వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పూలాంగి సేవ, ప్రత్యేక అలం కారం నిర్వహిం చారు. ఉదయం 9.30కి స్వామి వారికి ఉభయ దేవేరు లతో కలపి ప్రత్యేక అలంకారం నిర్వహించి, వేద పండితుల వేదమంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కళ్యా ణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వ హించారు. అనంతరం స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో స్వామి,అమ్మవార్లకు ఊంజల్ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన,వసతి ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కె.జనార్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

మాటతప్పని.... మడమతిప్పని నాయకుడు జగనన్న

బుచ్చి జనవరి 6 ప్రభాతవార్త మాటతప్పని... మడం తిప్పని నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని బుచ్చిరెడ్డిపాళెం 7 వవార్డు కౌన్సిలర్ షేక్ షకిలా బేగం పేర్కున్నారు.వైసిపినాయకులు డాక్టర్ అల్లాబక్షుతో కలిసి ఆమె 3 వేల రూపాయాలు పెన్షన్‌ను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భారతదేశంలో ఎ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమపథకాలు,అ

లారీ ఢీ వ్యక్తి దుర్మరణం

మనుబోలు,జనవరి 6,ప్రభాతవార్త : చెన్నై కల కత్తా 16 వ నెంబర్ జాతీయ రహదారిపై శని వారం ఉదయం ఆరు గంటల సమయంలో టివీ ఎస్ ఎక్సెల్ ను లారీ ఢీకొనింది.ఈ ప్రమాదంలో వెంకటాచలం మండలం ఇడిమేపల్లి గ్రామానికి చెందిన కురుగొండ రామయ్య (45) దుర్మరణం చెందారు.వెంకటాచలం నుండి ఇడిమేపల్లి కి టివీఎస్ ఎక్సెల్ లో బయలుదేరాడు.పోర్టు రోడ్డు వద్ద వీళ్ళ మోపెడ్ ను లారీ ఢీకొనింది.ఈ తీవ్రత కు రామయ్య లారీ కింద పడ్డాడు.వెంటనే అతని శరీరంపై లారీ చక్రాలు ఎక్కడంతో లారీ చక్రాల కింద నలిగి రామయ్య క్షణాల్లో ప్రాణాలు విడి చాడు.ఈ ప్రమాదంలో మోపెడ్ వెనుకాల కుర్చోన్న శ్యామల అనే మహిళ కు స్వల్ప గాయాలు తగిలాయి.ఎస్సై అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.లారీ డ్రైవర్ లొంగిపోగా,లారీ ని స్వాధినం చేసుకున్నారు.

18 సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఆడ పిల్లలకు వివాహాలు చేయకూడదు

కావలి రూరల్, జనవరి 6 ప్రభాతవార్త ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు వివాహాలు చేయరాదని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ ఆధ్వర్యంలో విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాల మీద తల్లిదండ్రుల పాత్ర, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల మీద కావలి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ.యం.వి.శేషమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న అనేక పథకాలు, రాయితీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య ప్రాధాన్యత తెలుసుకొని మీ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి చేరేందుకు పాటుపడాలన్నారు. బాల్యంలో పిల్లలకు వివాహాలు జరిపించినట్లయితే వారిపై కఠిన చర్యలు పోలీసులు తీసుకుంటారని హెచ్చరించారు. మీ తల్లిదండ్రులకు అన్ని విధాల నచ్చచెప్పి ఇష్టపడి, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషాలు మాట్లాడుతూ అవగాహన కార్యక్రమాల వల్ల కొంత వరకైనా బాలికల్లో, తల్లిదండ్రుల్లో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాల కార్మిక వ్యతిరేక సంస్థ నెల్లూరు జిల్లా కన్వీనర్ మహ్మద్ అబ్దుల్ అలీం, రత్నం ఫౌండేషన్ యం.వి.ప్రసాదరావు, విశ్రాంత తహశీల్దార్ మొగల్ సిరాజ్‌బేగ్, జాగో సంస్థ అధ్యక్షులు జమీర్, గుడ్‌మెన్ అధ్యక్షులు సోమిశెట్టి బ్రహ్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఔషధ తనిఖీ అధికార కార్యాలయ భవనానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన

కావలి, జనవరి 6 ప్రభాతవార్త కావలి పట్టణ ఫైరాఫీసు రోడ్డులో ఔషధ తనిఖీ అధికార కార్యాలయ భవనానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం శంఖుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కావలి ప్రాంతంలో నూతనంగా మెడికల్ షాపులు ప్రారంభించుకోవడానికి అనుమతులు, నాణ్యమైన మందులు అందేలా చర్యలు తీసుకునేందుకు కావలి ఔషధ తనిఖీ అధికార కార్యాలయ భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఔషధ తనిఖీ అధికార కార్యాలయం నిర్మించుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిధులు కేటాయించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వీరకుమార్‌రెడ్డి, డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు వెంకట కృష్ణ, కీర్తి పవిత్ర, మెడికల్ షాపుల యాజమానులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం

కోవూరు, జనవరి 6ప్రభాతవార్త : ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం మండలంలో నూతనంగా మంజూరైన 162 నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అవ్వాతాతలకు, అక్కచెల్లెమ్మలకు 3 వేల రూపాయల పెన్షన్‌ను అందిస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 33 పథకాలను ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. కేవలం పేదరికమే అర్హతగా నిర్ణయించి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటికే అందించేలా ముఖ్యమంత్రి దృష్టి పెట్టారన్నారు. గతంలో పింఛన్‌లు పొందాలన్నా, మంజూరు కావాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేనే వచ్చేవన్నారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదన్నారు. వలంటీర్లు ప్రతి నెల 1వ తేది వేకువజామునే లబ్ధిదారుల ఇంటి తలుపు తట్టి పింఛన్ అందజేస్తున్నారన్నారు. భారతదేశంలోనే పేదల గురించి ఆలోచిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే అన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాలోని పేద కుటుంబాలను ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారన్నారు. గాంధీజీ కన్న కలలను నెరవేరుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. దీనికి తోడు పింఛన్ 3 వేలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే అన్నారు. ఇటువంటి మంచి ముఖ్యమంత్రిని మరలా గద్దెనెక్కేలా ప్రజలు సహకరించాలన్నారు. ఎన్నికలు వస్తున్నాయని, పగటి వేషగాళ్లు వస్తున్నారని, వారి మాటలు నమ్మకుండా ఓటుకు వారిచ్చే 2 వేలు నుంచి 5 వేలు వరకు తీసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీడీవో శ్రీహరిలు ప్రసంగించారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, నేతలు చంద్ర శేఖర్, విజయసేనారెడ్డి శ్రీనివాసరెడ్డి, జుబేర్ బాషా, చిరంజీవి, అంజన్‌రావు, , ఆదిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీకుమారి,జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు సుధాకర్, ఉపసర్పంచ్ మైనుద్దీన్,, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, భాస్కర్, గంగవరం ఉపసర్పంచ్ మోషా, ప్రసాద్,, కోవూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్, పెద్దసంఖ్యలో నేతలు ఉన్నారు.

వైసిపి నేత వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కావలి, జనవరి 6 ప్రభాతవార్త 29వ వార్డులో వైసిపి నేత పలకా వెంకటేశ్వరరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నేతలు పాల్గొన్నారు.

నెల్లూరు నగరపాలక సంస్థలో ఉధృతంగా కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

నెల్లూరు కార్పొరేషన్,జనవరి6,ప్రభాతవార్త రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థలో అన్ని విభాగాల కార్మికుల భాగస్వామ్యంతో 12వ రోజుకి చేరిన సమ్మె ఉధృతంగా కొనసాగింది.సమ్మె అణచివేసేందుకు చూస్తే పదిరెట్లు ఉధృతం చేస్తామని నినదాలు చేశారు.దళిత గిరిజన మహిళలపై కార్పొరేటర్ల అనుచరులు దాడులు చేయడం విచారకరమని వివరించారు.సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలని,మొక్కుబడికి,పేరుకి,సాగదీసే రూపంలో చర్చలు జరపడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.శనివారం బారాషాహీద్ దర్గా వద్ద మున్సిపల్ కార్మికులు ప్రార్థనలు నిర్వహించి జగన్ మనసు మారాలని ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలని కార్మికులు వేడుకున్నారు.అనంతరం బారాషాహీద్ గ్రౌండ్ నుండి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.అసెంబ్లీ సాక్షిగా జగన్ హామీని అమలు చేయమని కోరుతున్నామన్నారు.ఇచ్చిన మాట అమలు చేయకుండా కార్మికులపై నిర్భంధం,బెదిరింపులకు పాల్పడటం అత్యంత సిగ్గుచేటనిచెప్పారు.వైసీపీ ప్రభుత్వం కార్మికులపై కార్పొరేషన్ అధికారులను,పోలీసుల ను,కార్పొరేటర్ అనయాయులుగాఉన్న రౌడీలను ప్రయోగించి దాడులు చేస్తున్నదన్నారు.దళిత గిరిజన నిరుపేద పారిశుద్ధ్య మహిళలపై ఇటువంటి దాడులు చేయడం వైసీపీ ప్రభుత్వ పతనానికి దారతీయక తప్పదన్నారు.సానుకూలంగా చర్చలు జరిపి ఇచ్చిన మాటప్రకారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.అలాకాకుండా అణచివేయాలని చూస్తే పదిరెట్లు ఉధృతం సమ్మె కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తుల కృష్ణయ్య,సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్,అల్లాడి గోపాల్,డివైఎఫ్ఐనగర కార్యదర్శి బీసీ నరసింహ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ,సుజాతమ్మ,అశోక్, దేశమూర్తి,లోకేష్, సునీల్,సుబ్బు ,నాగేశ్వ రరావు, మనోజ్, బాలు,కృష్ణ,ముని మోహన్‌బాబు, మహేష్,వంశీ, షబ్బీర్,మరియన్న, కిరణ్,కంప్యూటర్ ఆపరేటర్లు సుధా బాబు,భరత్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పర్వతరెడ్డిని ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి

నెల్లూరు,జనవరి6 ప్రభాతవార్త-విద్య
రెండురోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చైన్నై అపోలో హాస్పిటల్‌లో చిక్సిత పొందుతున్న తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శనివారం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలసుకున్నారు. త్వరగా కోలుకోవాల ని ఆయన కోరారుకున్నారు. కాగా ప్రమాదం జ రిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి.సుబ్బారెడ్డి, సిఎం కార్యాలయ అధికారి హరికృష్ణలు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి మెరుగైన వైద్యం అదించాలని హాస్పిటల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయటం జరిగిందని, తాను ప్రస్తుతం కోలుకుంటున్నానని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రెండురోజుల్లోనే హాస్పిటల్ డిశ్చార్జ్‌అయినెల్లూరుకు వస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రికి జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కృష్ణచైతన్యలో ఘనంగా "టెక్నోఫెస్ట్ విజ్ఞాన-2కే24"

నెల్లూరు,జనవరి6 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాల జీలో శనివారం ఆ కళాశాలలోని ఎంసిఏ,కంప్యూటర్స్ డిపార్టెండ్ విద్యార్థులు టెక్నో ఫెస్ట్ విజ్ఞాన-2కె 24ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ ఆర్‌వి. కృష్ణారెడ్డి, పి.రానా ప్రమోద్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఎంపిఏ,ఎంసిఏ విద్యార్థులతోపాటూ అధ్యా పకులు కూడా కలిసి ఒక్కరోజు జాతీయస్థాయి సెమినార్‌ను నిర్వహించుకోవటం గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ఉపకరించే ఇటువంటి అనేక కార్యక్రమాలను జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నా మన్నారు. అనంతరం మరో ముఖ్యఅతిథి విక్రమసింహపురి యూనివర్శిటీ ప్రోఫెసర్ అందే ప్రసాద్ మాట్లా డుతు ఇటువంటి ఫెస్ట్‌లను నిర్వహించటం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలితీయ బడుతుం దన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణచైతన్య విద్యాసంస్థల యజమాన్యం అభినంద నీయమని కొనియాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవటం ద్వారా ఉజ్వల భవిష్యత్‌ను పొందే వీలు కలుగుతుందన్నారు. అనంతరం యూనివర్శిటీ ప్రొఫెసర్స్ హుస్సేనయ్య, విజయలక్ష్మీ, అందే ప్రసాద్‌లు పేపర్ ప్రిపరేషన్,పోస్టర్ ప్రిపరేషన్, కోడ్ ప్రిపరేషన్, టెక్నో క్విజ్ లను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ప్రధమ బహుమతిగా రూ,5116, ద్వితీయ బహుమతిగా రూ.3116, తృతీయ బహుమతిగా రూ.1116 అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్స్ యు.మల్లికార్జునయ్య, రామాంజనేయలురెడ్డి, టి.జ్యోతి, ప్రిన్సిపాల్ ఎం.ప్రసాద్, ఎంసిఏ సిబ్బంది ఫణికుమార్, కన్వీనర్ ఎ.వెంకటకృష్ణ, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల మధ్యహ్నా బోజనం

పథకాన్ని పరిశీలించిన ఎపి ఫుడ్ కమీషన్ మెంబర్ పరిశీలించారు

సంగం జనవరి 6 ప్రభాతవార్త సంగం బాలికల గురుకుల పాఠశాలలో మద్యహ్నా బోజనం ను ఎపిపుడ్ కమీషన్ మెంబర్ జి. దేవి పరిశీలించారు.డైనింగ్ హాల్, సరుకులు నిలువ చేసే గదిని తనీఖీ చేశారు .మద్యహ్నం విద్యార్థుల బోజనంను పరిశీలించిన ఆమె మెను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అంగ న్ వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలను, హాస్టల్స్‌ను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో వంద శాతం విద్యార్థులు బోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు పెట్టే మెనులో ఎక్కడైనా లోపం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థులకు ప్రభుత్వం ఎంత క్వాంటిటీ బోజనం తినాలి వారు అలా తెంటున్నారా లేదా అని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.కొంతమంది విద్యార్థులు మద్యహ్నా బోజనం తినేలా వారు ఇంటి వద్ద నుండి లంచి బాక్స్ తీసుకొని రాకుండా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిడి రమేష్,పలువురు అధికారులు ఆమె వెంట ఉన్నారు.

నేటి నుండి ప్రతి రోజు కీలకమే

నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త- వైద్యం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు నేటి నుండి ప్రతి రోజు కీలకమైన తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నారాయణ మెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి నారాయణతో పాటుటీడీపీ పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లు 28 డివిజన్లకు సంబంధించి టీడీపీ నాయకులు, ప్రెసిడెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ 2024 ఎన్నికల్లో ఎలా పని చేయాలి, ఇలా పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు నారాయణ దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు తక్కువ సమయం ఉందని అన్నారు. ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్త చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అభిమానులందరూ కలిసికట్టుగా పనిచేసి విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రజల్లో విస్తృతంగా వెళ్లి టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేయాలన్నారు. అదే విధంగా అధికారంలోకి వచ్చిన వైసీపీ నెల్లూరు నగరాభివృద్ధికి పూర్తిగా విస్మరించిందన్న విషయాన్ని వారికి వివరించాలన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చేసిందని ఇదే మనకి మంచి సమయమన్నారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను గమనించిన వైసీపీ అధికారం చేపట్టాక ఏపీ అభివృద్ధి పదేళ్లు వెనక్కి నెట్టబడిందని, వైసీపీ ప్రజలకు చెప్పుకునేందుకు కూడా ఒక్క అభివృద్ధి కూడా చేయలేదని, ప్రజా సేవ చేయడంలో వైసీపీ పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. ఒక్క ఛాన్స్ పేరుతో గద్దె నెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, నిర్దాక్షిణ్యంగా యధేచ్ఛగా ప్రజలను దోపిడి చేయడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి విజేతరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దొడ్డవనేని రాజా నాయుడు, నగర అధ్యక్షులు మామిడాల మధు, అన్నంగి ప్రసాద్, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, మొయినుద్దీన్, కొమారి విజయ తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు-2 అభ్యర్థులకు మెలుకువలు నేర్పిన మురళీమోహన్

నెల్లూరు టౌన్, జనవరి 6, ప్రభాతవార్త శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహిస్తున్న గ్రూపు-2 అభ్యర్థులకు కోచింగ్‌లో భాగంగా 2002 గ్రూప్ వన్ బ్యాచ్‌కు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫైర్ సర్వీసెస్ డిపార్టుమెంట్ డైరక్టర్ డి.మురళీ మోహన్ గెస్ట్ లెక్చరర్‌గా శనివారం హాజరయ్యారు. అభ్యర్థులకు సులభ పద్ధతిలో గ్రూపు-2 పోటీ పరీక్షల్లో అధిక మార్కులు సాధించడం పట్ల పలు మెలుకువలు ఇచ్చారు. జనరల్ స్టడీస్‌తో పాటు ప్రకృతి వైపరీత్యాల పాఠ్యాంశాలలో ఆయన ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపు ఉన్న శోధన నగర్ పాత మీ సేవ కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మంచి ఫలితాలు సాధించే దిశగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై.వెంకటయ్య ప్రత్యేక శ్రద్ధతో నిపుణులైన గెస్ట్ లెక్చరర్స్‌ను రప్పించి అభ్యర్థులకు వివిద పాఠ్యాంశాలలో బోధన అందిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీ స్టడీ సర్కిల్లో ఫ్యాకల్టీగా ఉన్న కుట్టి ఇనిస్టిట్యూషన్ అధినేత లతీఫ్ సూచన మేరకు తన వద్ద శిక్షణ పొందిన మురళీమోహన్‌ను వెంకటయ్య సహ కారంతో ఒక్క రోజు పాటు గెస్ట్ లెక్చరర్‌గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ అందజేశారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా అభ్యసనం చేయాలని పాఠ్యాంశంలోని ప్రతి విషయాన్ని అర్థం చేసుకొని ముందుకు వెళ్లినప్పుడు పోఈ పరీక్షల్లో విజయం సాధించడం సులభతరం అవుతుందని సూచించారు. బీసీ స్టడీ సర్కిల్ నందు డిసెంబర్ నెల 27వ తేదీ నుండి గ్రూపు-2 కోచింగ్‌కు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మురళీమోహన్‌కు వెంకటయ్య పూల మొక్కను అందించి సన్మానంతో అభినందించారు.

దేశంలో అధిక మొత్తంలో పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం మనదే

వలేటివారిపాలెం జనవరి 6, ప్రభాతవార్త సామాజిక పింఛన్ల పం పిణీ అమలు విషయంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాద యాత్రలో ఇచ్చిన హామీ మేరకు పెను మార్పులు తీసుకొచ్చినట్లు కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిఅన్నారు. గతంలో నామమాత్రపు పింఛను అందుకునెందుకు లబ్ధిదారులు నానా కష్టాలు పడేవారన్నారు. జగన్‌మో హన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ల ద్వారా ప్రతినెలా 1వ తేదీనే లబ్ధిదారులు ఇంటివద్దకే వెళ్లి పించను ఇస్తుండడంభారతదేశంలో ఎక్కడా లేదని తెలిపారు. దేశంమొత్తంలో ఎక్కువ మందికి పించన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రము మనదేనని స్థానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఫించన్లు ఒక్కొక్కరికి రూ.3వేలకి పెరిగిన సందర్భంగా 'నూతన పించన్లు పంపిణీ కార్యక్రమం' ఏర్పాటుచేశారు.మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీవో రఫీక్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూ.58వేలు మాత్రమే పించను రూపేణా అందేయని, జగనన్న నాలుగన్నరేళ్లలో ఈ మొత్తం రూ.1.47లక్షల చెల్లించినట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో 39లక్షలమంది లబ్ధిదారులుంటే కేవలం రూ.400కోట్లు మేర చెల్లించేవారన్నారు.నేడా సంఖ్య 66.34లక్షల మందికి రూ.23,556కోట్లు చెల్లిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా గతంలో పించను తీసుకునెందుకు అవ్వాతాతల ఇక్కట్లు వర్ణనాతీత మన్నారు. నేడా పరిస్థితికి జగనన్న చరమగీతంపాడారని, వాలంటీరే నేరుగా అవ్వాతాతలకు అందిస్తున్న ఘ నత ముఖ్యమంత్రిదేనన్నారు.పించన్లే కాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పదకాలను సోదాహ రణంగా వివరించారు. ఈ పథకాలు పూర్తిస్థాయిలో అందిం చెందుకు జగనన్నను ఆశీర్వదించాల్సిన అవసరము ఎంతైనా ఉందని వ్యాఖ్యానించారు.ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతిలు మాట్లాడుతూ ఇటువంటి సుపరిపాన మునుపెన్నడూ చూడలేదని వ్యాఖ్యానించారు.లబ్ధిదారులు సంతోషానికి అవదుల్లేవని వివరిం చారు. సభానంతరం పలువురు లబ్ధిదారులకు పించన్లు అందచేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి, ఇంటూరి హరిబాబు, సీనియర్ నేతలు అనుమోలు వెంకటేశ్వ ర్లు,అ నుమోలు వెంకటస్వామి, సంజీవరెడ్డి,ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర,యానాదయ్య, సర్పంచ్‌లు దేగా బుజ్జి, గురిజాల కిష్టయ్య,ఇరపని సతీష్,అనుమోలు అమరేశ్వరి,విజం వెంకటేశ్వర్లు,మన్నం రమేష్, అంకభూ పా లపురం నుంచి బొమ్మిరెడ్డి తిరుపతిరెడ్డి శాఖవరం నవులూరి రత్తయ్య, నలదలపూరు మన్నం వెంకటేశ్వర్లు, అత్తంటివారిపాలెం నుంచి కంచర్ల బాలాజి, మద్దాళి రామారావు, కల్లూరిగోవిందయ్య పాల్గొన్నారు.

నరేంద్ర మోడి నాయకత్వాన్ని ప్రపంచదేశాలు అభినందిస్తున్నాయి

చేజర్ల జనవరి 6 ప్రభాతవార్త భారత ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాన్ని ప్రపంచదేశాలు అభినందిస్తున్నాయని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కుంకుబాలయ్యనాయుడుప్రశంసించారు. చేజర్ల మండలంలోని బిల్లుపాడు,కాకివాయి గ్రామాలలో భారత్ వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడుతు కేంద్రప్రభుత్వ పథకాలపై ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. కేంద్రప్రభుత్వం ద్వార